# మహిళల చేతిలో నేతల తలరాత!

**" నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ మహిళా ఓటర్లు ఎక్కువసంఖ్యలో వున్నారు. ఇప్పటి వరకు 20లక్షల 60వేల ఓటర్ల పేర్లు జాబితాలో నమోదై వుంటే వీరిలో 10,50,138 మంది మహిళా ఓటర్లుండడం విశేషం."**

ఎన్నో మహిళా ఉద్యమాలకు ఊపిరుదు పోసిన నెల్లూరు జిల్లాలో మహిళా ఓటర్లు ఎక్కువగా వున్నారు. కావలి, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు, నెల్లూరు రూరల్, సర్వేపల్లి, గూడూరు, సూళ్లూరుపేట, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో పురుష ఓటర్ల కన్నా మహిళా ఓటర్లే మిన్న. జిల్లావ్యాప్తంగా 10 అసెంబ్లీ నియోజక వర్గాలలో దాదాపు 20 లక్షల 60వేల మంది ఓటర్లు జాబితాల్లో నమోదు కాబడి వున్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రాపూరు, అల్లూరు అసెంబ్లీ నియోజకవర్గాలు రద్దుకావడంతో క్రొత్తగా నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడడంతో పోలింగ్ స్టేషన్‌లతోపాటు మండలాలు సైతం మారిపోయాయి. మార్పులు చేర్పులలో కొందరి పేర్లు గల్లంతయ్యాయి.

గతంలో అల్లూరు అసెంబ్లీ నియోజకవర్గంలో వున్న బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాలు పునర్విభజనలో కావలి నియోజకవర్గంలో కలిసిపోగా బుచ్చిరెడ్డిపాళెం మండలం కోవూరు నియోజకవర్గంలో చేరింది. రాపూరు నియోజకవర్గంలోని మండలాలు సర్వేపల్లి, వెంకటగిరి, నియోజకవర్గంలో కొన్ని కలవగా క్రొత్తగా ఏర్పడిన నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంలో సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని మండలాలు, రాపూరు నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలను చేర్చడం జరిగింది. నియోజకవర్గాలను పునర్విభజన చేయడంతో మండలాల సరిహద్దులు మారిపోయాయి.

జనవరి నెలలో రూపొందించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20లక్షల 60వేల మంది ఓటర్లుగా నమోదు కాబడివున్నారు. కోవూరు నియోజకవర్గం 2లక్షల, 24వేల 392 మంది ఓటర్లు కలిగి ప్రథమస్థానం లోనూ, రెండవ స్థానంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం (2,23,465), మూడవస్థానంలో సూళ్ళూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం (2,12,868) వుంది. అన్ని నియోజక వర్గాల కంటే ఆత్మకూరు నియోజకవర్గంలో అతి తక్కువగా 1,86,659 ఓటర్లు వున్నారు.

పోలింగ్ స్టేషన్ల విషయంలో వెంకటగిరి నియోజకవర్గం (216) ప్రథమ స్థానంలో వుండగా, ద్వితీయ స్థానంలో ఉదయగిరి నియోజకవర్గం (256), తృతీయస్థానంలో కోవూరు నియోజకవర్గం (252) చేరింది. అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల కంటే తక్కువ పోలింగ్‌స్టేషన్లు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో (190) వున్నాయి. అత్యధిక మహిళాఓటర్లు కోవూరు నియోజకవర్గంలో (1,16,046) వుండగా, అత్యధిక పురుష ఓటర్లు (1,10,373) నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వున్నారు. తక్కువ మహిళా ఓటర్లు (94,715), తక్కువ పురుషుల ఓటర్లు (91,944) ఆత్మకూరు నియోజకవర్గంలో నమోదయ్యారు.

ఓటరు జాబితాలలో చోటు చేసుకొన్న లోటుపాట్లను సరిదిద్దేందుకు ఎన్నికల సంఘం ఈ నెల 23వ తేది వరకు గడువు పెంచింది. ఈ గడువులోగా ఓటరు నమోదు, పేర్ల చేర్పులు, మార్పులు చేపడతారు. తుది జాబితాను రూపొందిస్తే పోలింగ్ స్టేషన్లు మరికొన్నింటిని ఏర్పాటు చేసే అవకాశం వుంది.

పునర్విభజన పుణ్యమా అంటూ జిల్లాలోని రాపూరు, అల్లూరు అసెంబ్లీ నియోజకవర్గాలు రద్దు కావడం వల్ల ఓటరు జాబితాలు, పోలింగ్ స్టేషన్లు పూర్తిగా మారాయి. మారిన ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకొనేందుకు ప్రజలతోపాటు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇక్కట్లు పడుతున్నారు. గతంలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో 150 పోలింగ్ స్టేషన్లు వుండేవి. పునర్విభజనలో ఒక్కో నియోజకవర్గంలో 200 నుంచి 260 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటై వున్నాయి. ఒక్కో పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎన్ని గ్రామాలు, కాలనీల ఓటర్లను చేర్చారన్న విషయం స్పష్టంగా పొందుపరచడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు.

నెల్లూరు నగరంలోని కొన్ని మునిసిపల్ డివిజన్‌లు, సర్వేపల్లి నియోజకవర్గంలో వుండగా కొన్ని డివిజన్‌లను నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంలో చేర్చారు. గతంలో నెల్లూరు నగరం నియోజకవర్గంలో 240 పోలింగ్ స్టేషన్లు వుండేవి. ప్రస్తుతం వీటిని 190 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. నగరంలోని శివారు ప్రాంతాలను నెల్లూరురూరల్ నియోజకవర్గంలో విలీనం చేయడంతో పోలింగ్ స్టేషన్ల సమాచారం తెలుసుకొనేందుకు రాజకీయపార్టీల ప్రతినిధులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ ప్రయత్నాలు ఫలించే సూచన కన్పడడం లేదు.

| నెం. | శాసనసభ నియోజకవర్గం | పోలింగ్ కేంద్రాలు | పురుషులు | స్త్రీలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 233 | కావలి | 243 | 1,04,348 | 1,09,906 | 2,14,254 |
| 234 | ఆత్మకూరు | 238 | 91,944 | 94,715 | 1,86,659 |
| 235 | కోవూరు | 252 | 1,08,346 | 1,16,042 | 2,24,392 |
| 236 | నెల్లూరు సిటీ | 190 | 93,705 | 95,891 | 1,89,596 |
| 237 | నెల్లూరు రూరల్ | 214 | 1,10,038 | 1,12,742 | 2,22,780 |
| 238 | సర్వేపల్లి | 222 | 94,145 | 97,698 | 1,91,843 |
| 239 | గూడూరు (ఎస్సీ) | 251 | 1,01,404 | 1,06,505 | 2,07,909 |
| 240 | సూళ్లూరుపేట (ఎస్సీ) | 250 | 1,04,458 | 1,08,410 | 2,12,868 |
| 241 | వెంకటగిరి | 261 | 1,01,061 | 1,05,508 | 2.06,569 |
| 242 | ఉదయగిరి | 256 | 99,206 | 1,02,367 | 2,01,573 |


మేం తలచుకొంటే ఏమైనా చేస్తాం!

## సర్వీసు ఓటర్లు

జిల్లాలోని పది నియోజకవర్గాలలో 776 మంది సర్వీసు ఓటర్లు నమోదయ్యారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే కావలిలో 100 మంది, ఆత్మకూరులో 76 మంది, కోవూరులో 111 మంది, నెల్లూరు సిటీలో 70 మంది, నెల్లూరు రూరల్‌లో 46 మంది, సర్వేపల్లిలో 16 మంది, గూడూరులో 31 మంది, సూళ్లూరుపేటలో 78 మంది, వెంకటగిరిలో 61 మంది, ఉదయగిరిలో అత్యధికంగా 187 మంది నమోదయ్యారు. ఓటర్ల నమోదుకు 23వ తేది వరకు గడువుండడంతో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం వుంది.




ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

ఎనభైఏళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా
ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా
"సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.
1-12-2008 నుండి 31-3-2009 మధ్య కాలంలో
చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200/- జీవిత చందా రూ.1000/-

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు
వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

# ఎండుతున్న పైర్లు

వెంకటగిరి నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో ఎండుతున్న పైర్లు రైతులకు కంటతడి పెట్టిస్తున్నాయి. ఎటు చూసినా పంట ఎండిపోతుండడంతో వారు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారు. కొండక్రింది గ్రామాలైన పాలకొం

## దిక్కుతోచని వెంకటగిరి రైతులు!

డసత్రం, లాలాపేట, దాచెరువు, పామసానిగుంట, మొక్కలపాడు, అల్తూరుపాడు గ్రామాలలో దాదాపు 1200 ఎకరాలలో పైరు ఎండిపోతున్నది. చేతికి అందే దశలో నిలువునా ఎండబెట్టుకోవాల్సి రావడంతో రైతులు దిగాలు పడిపోయారు. సమీపంలో తెలుగుగంగ కాల్వ వున్నా చెరువులకు నీరు వచ్చే అవకాశం లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొనింది. గొడ్డేరుపై ఆనకట్ట వున్నా రెండుసార్లు చెరువులు నిండనిదే ఫలితం కన్పించదు. ఈ పరిస్థితులలో రైతులకు దిక్కుతోచడం లేదు.



నెల్లూరు శాంతి కళ్యాణ మండపంలో జరిగిన ప్రజారాజ్యం పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ జిల్లా కన్వీనర్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి. వేదికపై సన్నేసాహెబ్, బట్టేపాటి నరేంద్రరెడ్డి, స్పందన ప్రసాద్ తదితరులు.

# విద్యుత్ కోతతో సతమతం

ఎన్నికల తరుణంలో గ్రామాల్లో విధిస్తున్న విద్యుత్‌కోత ప్రభావం అధికార కాంగ్రెస్‌పార్టీపై చూపనుందా అనే విషయంపై విస్తృత చర్చ జరుగుతున్నది. గత ఎన్నికలలో కాంగ్రెస్ ఈ అంశాన్ని తనకు అనుకూలంగా మలచుకొని విజ

## గ్రామాల్లో నరకయాతన!

యం సాధించడం తెలిసిందే. దీనికితోడు ఉచిత విద్యుత్‌ను 24 గంటలు నిరంతరాయంగా సరఫరా చేస్తామన్న హామీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అలాంటిది తిరిగి ఎన్నికలు జరగనున్న పరిస్థితులలో గ్రామాల్లో ఐదారు గంటలకు పైగా విద్యుత్‌కోత వుంటుండడంతో ప్రజలు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. మరో వైపు విద్యార్థులు ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో విద్యుత్ అంతరాయం ఇబ్బందులు కలుగజేస్తున్నది. దీనిపై సర్వత్రా

తొరువ 14వ పేజీలో

# ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి!

కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తున్న అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ప్రజారాజ్యం పార్టీ పిలుపునిచ్చింది. నెల్లూరులో గడపగడపకు పాదయాత్ర చేపట్టిన సందర్భంగా పార్టీ అధికార ప్రతినిధి ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి మాట్లాడారు. 60ఏళ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి మడుగులో కూరకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు అండగా వుంటామని చెప్తూనే వారిని దగా చేసిందని మరో అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి విమర్శించారు. చిరం

## ప్రజారాజ్యం నేతల ప్రచారం

జీవి ముస్లింలకు అండగా వుంటామని చెప్పిన వెంటనే హైదరాబాద్‌లో హుమయూన్‌కు టిక్కెట్ కేటాయించారని చెప్పారు. చిరంజీవి సేవా సమితి అధ్యక్షుడు కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిరంజీవిని ముఖ్యమంత్రిని చేసే వరకు ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని కోరారు. చిరంజీవి చేప ట్టనున్న సంక్షేమ పథకాలు, వంద రూపాయలకే వంటసరుకు పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజారాజ్యం పార్టీ కో-కన్వీనర్ ముక్కాల ద్వారకనాథ్, చంద్రమోహన్, ఎస్ఎస్.యాదవ్, సుధీర్, సన్నే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



తన ప్రేమ వివాహం వివాదాస్పదమవడంతో నెల్లూరులో ఎస్పీని కలిసి తమకు రక్షణ ఇవ్వమని కోరిన ప్రజారాజ్యం పార్టీ నాయకుడు తూమాటి శశిధర్‌రెడ్డి దంపతులు.



నెల్లూరు బాలాజీనగర్‌లో ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీచేస్తున్న తనకు ఓటెయ్యాలని ప్రచారం చేస్తున్న ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి.

# ప్రచారంలో ప్రసన్న సతీమణి!

కోవూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ప్రచారాన్ని ఉధృతం చేయగా, అదేబాటలో ఆయన సతీమణి గీత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. విడవలూరు మండలంలో పొన్నపూడి, చంద్రశేఖరపురం తదితర ప్రాంతాలలో ఆమె తన భర్తను గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థిస్తూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేద, సామాన్య ప్రజలకు చట్ట సభలలో అవకాశం లభించిందన్నారు. ముఖ్యంగా మహిళలకు పెద్దపీట వేసింది

## విడవలూరులో మంచి స్పందన

టిడిపి అని, ఆస్తిహక్కు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక మార్పు తెలుగుదేశంలోనే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్‌పార్టీ పేదలకు చేసిందేమిలేదని విమర్శించిన ఆమె అసెంబ్లీకి ప్రసన్నకుమార్‌రెడ్డిని, పార్లమెంటుకు వంటేరు వేణుగోపాలరెడ్డిని గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఆమెవెంట ఉషారాణి, వజ్రమ్మ, రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి దేశంలో సెగలు!

ఉదయగిరి తెలుగుదేశం పార్టీలో అసమ్మతి చెలరేగింది. జిల్లాలో ఇటీవల బాలకృష్ణ పర్యటన సందర్భంగా ఉదయగిరి దేశం అభ్యర్థిగా కంభం విజయరామిరెడ్డిని ప్రకటించడంతో అప్పటివరకు లోలోన రగులుతున్న వర్గ విభేదాలు ఒక్కసారి భగ్గుమన్నాయి. ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్న కామేపల్లి వెంకటరత్నం; తెలుగుదేశంలోనే వుంటూ ఎటూ తేల్చుకోలేక పోతున్న మాదాల జానకిరామ్‌లు బాలకృష్ణ ప్రకటనతో అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. గత ఎన్నికలలో తెలుగుదేశం విజయం కోసం కష్టపడి పనిచేసిన తనను కాదని

## కంభం పోటీచేస్తాడని చెప్పాక పరిస్థితిది

విజయరామిరెడ్డి అభ్యర్థిత్వం పట్ల అధిష్టానం మొగ్గు చూపడాన్ని జానకిరామ్ జీర్ణించుకోలేకపోతున్నారు. అలాగే మరో ఆశావహుడు కామేపల్లి వెంకటరత్నం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. తన భవిష్యత్తు నిర్ణయంపై కార్యకర్తలు, అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు.

తొరువ 14వ పేజీలో




నెల్లూరు వైఎంసిఏ గ్రౌండ్‌లో జరిగిన క్రైస్తవ సంఘ కాపరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి అల్లుడు బ్రదర్ అనిల్‌కుమార్.

# నేను గాంధీని కాను!

## మనసులో మాట చెప్పిన నెలవల

నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశా... అయినా అక్కడక్కడ అసంతృప్తి వుండడం సహజం. నేను గాంధీని కాను అందువల్లే అసమ్మతి, అలకలు తప్పకుండా వుంటాయి అని సూళ్లూరుపేట శాసనసభ్యుడు నెలవల సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు. ఎవరు ఏమను



కొన్నా జిల్లాలో దళితులు; రెడ్ల నాయకత్వం క్రిందే పని చేయాలని వ్యాఖ్యానించారు. వాళ్ల దళితులను సొంతబిడ్డల్లా చూసుకొంటారంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. సూళ్లూరుపేట నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది నేనే, టిక్కెట్ నాకే అని ధీమా వ్యక్తం చేసిన నెలవల సుబ్రహ్మణ్యం కార్యకర్తలు, నాయకులతో మంతనాలు చేయడంలో నిమగ్నమై వున్నారు. మండలంలోని గోపాలరెడ్డిపాళెంలో కార్యకర్తల సమావేశంలోనూ పాల్గొన్న ఆయన కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు.

### రెండెకరాలు ఇవ్వాలి

రాష్ట్రంలో ప్రతి పేదవాడికి రెండెకరాలు ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ పార్టీ ఆధ్వర్యంలో తడ నుంచి ర్యాలీ ప్రారంభమై నాయుడుపేటకు చేరుకొంది. ఈ సందర్భంగా బిఎస్పీ నాయకుడు డాక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పబ్బం గడుపుకొనేందుకు కిలో రెండు రూపాయల బియ్యం, కలర్ టివిలు వంటి ఆఫర్లు ప్రకటిస్తున్నారని విమర్శించారు. పేద, బడుగు బలహీన వర్గాలకు కావలసింది తాత్కాలిక సంక్షేమ పథకాలు కావని, వారికి శాశ్వత అభివృద్ధి కల్గించే పథకాలు కావాలన్నారు. ఓటర్లు అలాంటి కల్లబొల్లి మాటలు చెప్పే పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకొని తడ నుంచి ఓజిలి వరకు మోటారు సైకిళ్ల ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో అయ్యన్న రఘు, వెంకటస్వామి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు రంగనాయకుల స్వామి తెప్పోత్సవం దృశ్యం.

# నత్తనడకన ఓటర్ల నమోదు!

ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించి దాదాపు 14 రోజులు గడిచింది. ఓటరు నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయడంతోపాటు ప్రతి ఒక్కరికి ఓటరు గుర్తింపు కార్డులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం జిల్లా అధికారులను ఆదేశించడం జరిగింది. అయితే మండలస్థాయిలో మాత్రం ఓటరు నమోదు, లోటు పాట్లు సరిదిద్దే కార్యక్రమం నత్తనడక నడుస్తుంది. జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ప్రతిరోజు సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల ప్రక్రియ,

**రెవిన్యూ ఉద్యోగులను మందలించిన కలెక్టర్**

పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ఓటర్ల నమోదుపై సూచనలు చేస్తున్నారు. నియోజకవర్గాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా నియమింపబడిన వారు మండల తహశీల్దారు, విఆర్వోలు, పంచాయితీ కార్యదర్శుల చేత సక్రమంగా పని చేయించలేక పోతున్నారు. మండల తహశీల్దార్లు, విఆర్వోలకు బాధ్యతలు అప్పగించేస్తున్నారు. విఆర్వోలకు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన లేకపోవడం వలన అనేక అవకతవకలు చోటు

తొరవ 14వ పేజీలో

# మళ్లీ గెలిపించండి!

## ఓటర్లకు కొమ్మి అభ్యర్థన!

రానున్న ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని ఆత్మకూరు శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో ప్రచారం చేపట్టిన ఆయన కోటితీర్థంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వెంకయ్యస్వామికి పూజలు చేసిన తర్వాత ప్రచారం చేపట్టిన కొమ్మి టిడిపి అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుపేదలకు నెలకు రెండువేలు, మధ్య తరగతి వారికి 1000, పేదలకు 1500 రూపాయలు ఎటిఎం కార్డుల ద్వారా అందిస్తామని వివరించారు. పేదలకు



రెండున్నర ఎకరాల భూమి, పెళ్లి ఖర్చులకు లక్షరూపాయలు అందిస్తామన్నారు. ఆత్మకూరు శాసన సభ్యునిగా స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొందినా అభివృద్ధి కార్యక్రమాలు చేయనీకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడుగడుగునా అడ్డుపడ్డారని విమర్శించారు. కోటితీర్థంలో సిమెంటు రోడ్డు పనులు, వెంకయ్యస్వామి ఆలయం అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన తర్వాతే రాజకీయాల నుంచి వైదొలుగుతానని చెప్పారు. కొమ్మి ప్రచారంలో మాజీ మండలాధ్యక్షుడు రావి పెంచల రెడ్డి, కొమ్మి తిరుపతి నాయుడు, రవీంద్ర నాయుడు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సర్వేపల్లిలో మహిళా ఓట్లే కీలకం!

సర్వేపల్లి నియోజకవర్గంలో అభ్యర్థుల విజయావకాశాలలో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మహిళల ఓట్లు మరింత పెరిగాయి. 1955లో ఏర్పడిన ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 12 సార్లు ఎన్నికలు జరిగాయి. 6 సార్లు కాంగ్రెస్, 4సార్లు టిడిపి, ఒకసారి సిపిఐ, స్వతంత్రులు విజయం సాధించారు. ఇక్కడ నుంచి గెలిచిన బెజవాడ గోపాలరెడ్డి ముఖ్యమంత్రిగా పని చేయడం విశేషం. నియోజకవర్గంలో మొత్తం 1,90,931 ఓట్లు. వీటిలో పురుషులు 93,612, మహిళలు 97,319. మండలాల వారీగా పరిశీలించినట్లయితే ఈ విధంగా వున్నాయి. టిపిగూడూరులో మొత్తం ఓట్లు 34,624 పురుషులు 17,008, స్త్రీలు 17,616. ముత్తుకూరులో మొత్తం ఓట్లు 36,540; పురుషులు 17,742, స్త్రీలు 18,798. వెంకటాచలంలో మొత్తం ఓట్లు 41,963; మహిళలు 21,311, పురుషులు 20,652. మనుబోలు మొత్తం ఓట్లు 29,824 వీటిలో పురుషులు 14,502, స్త్రీలు 15,322, పొదలకూరు మండలంలో మొత్తం ఓట్లు 47,980, పురుషులు 23,708, స్త్రీలు 24,272. ఈ నియోజకవర్గంలో టిడిపి నుంచి సోమిరెడ్డి చంద్రమోహన్

తొరవ 14వ పేజీలో



# ఎంజిబ్రదర్స్‌లో ఆటోమేటిక్ కార్‌వాష్!




నెల్లూరు ఎంజి బ్రదర్స్‌లో ఆటోమేటిక్ కార్ వాషింగ్ సౌకర్యం ప్రారంభమయ్యింది. దీన్ని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ వై.జయకుమార్‌రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. దక్షిణ భారత దేశంలో తొలిసారిగా నెల్లూరులో ఈ

## దక్షిణ భారతంలోనే తొలి పాయింట్!

సౌకర్యం ఏర్పాటు చేశారు. ఏడు నిముషాల వ్యవధిలోనే కారును శుభ్రపరిచి ఇవ్వగల సామర్థ్యం ఈ మిషన్‌కు వుంది. మెత్తటి బ్రష్‌లతో వాహనాన్ని శుభ్రపరచడం ద్వారా కారు పెయింటింగ్‌కు ఎటువంటి గీతలుపడే అవకాశం లేదు. వాహనానికి వుండే తడిని కూడా కొద్దిసేపటిలోనే ఈ మిషన్ లేకుండా చేస్తుంది. భారతదేశంలో నెల్లూరులో ఏర్పాటు చేసింది రెండవ ఆటోమేటిక్ కార్ వాషింగ్ యూనిట్ అని ఎంజి బ్రదర్స్ పర్సనల్ మేనేజర్ ఎం.సుందరం చెబుతున్నారు.

## బ్రాహ్మణ మహాసభ చలివేంద్రం

రంగనాథస్వామి వారి ముసుగుల సేవ ఉత్సవానికి విచ్చేసిన భక్తులకు నెల్లూరు బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో మజ్జిగ, చల్లని త్రాగునీరు పంచారు. ఆరువేల మంది భక్తులకు మజ్జిగ, చల్లని త్రాగునీరు అందించారు. ఈ ఖర్చును బ్రాహ్మణ మహాసభ ఉపాధ్యక్షులు డాక్టర్ అజయ్‌కుమార్ భరిం

తొరవ 14వ పేజీలో



# సందడిలేని బిజెపి ఆఫీసు!

ఎన్నికల వేళ అన్ని రాజకీయ పార్టీలు, టిక్కెట్ ఆశావహులు, అభ్యర్థిత్వం ఖరారౌతుందన్న ధీమాతో ఉండే వాళ్ల ప్రచార ఆర్భాటాలతో నగరంలో హడావిడి చేస్తుంటే భారతీయ జనతా పార్టీలో మాత్రం ఆ ఉత్సాహం, ఎన్నికల సందడి ఎక్కడా కన్పించడం లేదు. నానాటికి తీసికట్టు అన్న చందంగా వుంది బిజెపి పరిస్థితి. జిల్లాకు చెందిన వెంకయ్యనాయుడు జాతీయ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తుంటే జిల్లాలో మాత్రం బిజెపి అనామకంగా తయారౌతున్నదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకనాడు ఎంతో పటిష్టమైన క్యాడర్, చురుకైన కార్యకర్తలతో నగరంలో బలంగా వున్న పార్టీ కాస్త నాయకత్వ లేమితో కొట్టుమిట్టాడుతున్నది. వర్గ విభేదాలు, గ్రూపులతో

## ఎన్నికలవేళ భలే విచిత్రం

ఒకరికొకరు, ఒకరినొకరు ఎదగనీయకుండా చేసుకొని చివరకు పార్టీని భ్రష్టు పట్టించారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులుగా వున్న సురేంద్రరెడ్డి పార్టీని సక్రమంగా నడిపించడంలో విఫలం కావడం, నాయకులు ఎవరికి వారు సొంత వ్యాపారాలు, వ్యవహారాలలో మునిగి తేలుతుండడంతో పార్టీలో స్తబ్దత నెలకొనింది. అన్ని పార్టీల అభ్యర్థులను ఖరారు చేస్తున్న తరుణంలో బిజెపి ఆఫీసులో ఆ కోలాహలం కన్పించకపోవడం పట్ల పార్టీని అభిమానించేవారు, కార్యకర్తలలో నిస్సత్తువ ఆవహించింది. అధినాయకత్వం ఎప్పటికి జిల్లాలో పార్టీని చక్కపెడుతుందనేది ప్రశ్నగా మిగిలింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ తరపున టిక్కెట్లు అడిగేవారు కరువయ్యారు.



రైతు సమస్యలను పరిష్కరించాలంటూ నెల్లూరులో రైల్‌రోకో చేస్తున్న రైతు సంఘాల సమాఖ్య ప్రతినిధులు.

# ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి!

### రైతు సంఘం డిమాండ్

రైతు ఉద్యమాల ద్వారా సాధించుకొన్న కనీస మద్దతు ధరలు, బోనస్‌ను రైతులకు అందకుండా మిల్లర్లు, మధ్య దళారులు దోచుక తింటున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు విమర్శించారు. ఎక్కువ మంది రైతులు వ్యవసాయ ఖర్చుల కోసం అధిక వడ్డీలకు అప్పుతెచ్చి వాటిని తీర్చను తక్కువ ధరకే ధాన్యాన్ని కల్లంలోనే తెగనమ్ముకొంటున్నారు. మద్దతు ధరను రైతులందరికీ అందేటట్లు చేసే బాధ్యత ప్రభుత్వానిది. పంజాబ్, తమిళనాడులో లాగా మద్దతు ధర ఆంధ్రప్రదేశ్‌లో లేదు. ఆ రాష్ట్రాలలో వరి ధాన్యానికి మద్దతు ధరగా వెయ్యి రూపాయలిస్తున్నారు. మన రాష్ట్రంలో 930 రూపాయలే ఇస్తున్నారు. పంజాబ్‌లో వరి ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా రైతుల వద్ద కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధర నేరుగా రైతులకు అందేటట్లు చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం కూడా రైతుల వద్ద నుంచి నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. లేకుంటే మండల కేంద్రాల్లో మార్కెట్ యార్డులో ధాన్యాన్ని నిల్వ చేసి బ్యాంకుల ద్వారా రైతులకు రుణమిప్పించాలని కోరారు. మధ్యదళారులను రూపుమాపితేనే రైతులు బాగుపడతారని వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. నెల్లూరులో ఈ దోపిడీ మరీ ఎక్కువని విమర్శించారు.

# డాక్టర్ జగదీష్‌కు ఆహ్వానాలు!

నెల్లూరీయుడు, ప్రఖ్యాత ప్రత్యామ్నాయ ఇంధన వనరుల నిపుణుడు డాక్టర్ జగదీష్‌కు తొమ్మిది అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనేందుకు ఆహ్వానాలందాయి. మార్చి 31 తేది నుంచి ఏప్రెల్ 2తేది వరకు జోర్డాన్‌లో జరిగే గ్లోబల్ కాన్ఫరెన్స్ ఆన్ రెన్యువబుల్స్ అండ్ ఎనర్జీ ఎఫిసియన్సీ ఫర్ డి నర్త్ రీజియన్ నిర్వహించే



సదస్సులో ప్రధాన ఉపన్యాసం చేస్తారు. జూన్ 29 నుంచి జూలై వరకు జర్మనీలోని యూరోపియన్ బయోమాస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారు. కెన్యాలోని నైరోబిలో జరిగే విండ్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారు. టర్కీలోని అంకారలో సెప్టెంబర్ 28, 29 తేదుల్లో జరిగే ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ క్లియర్ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ సదస్సులో పాల్గొంటారు. ఆస్ట్రేలియాలో సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 2 తేది వరకు, టర్కీ

తొరవ 14వ పేజీలో




# ఆరోగ్యశ్రీని వద్దంటారా?

### మహాకూటమి నేతల దిష్టిబొమ్మల దగ్ధం

పేద ప్రజల ఆరోగ్యానికి ఆసరాగా వున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎన్నికల కోడ్ చూపించి మహాకూటమిని ఆపడాన్ని నిరసిస్తూ ఎన్ఎస్‌యుఐ నగరంలో నిరసన ప్రదర్శన చేపట్టింది. విఆర్‌సి సెంటర్‌లో చంద్రబాబు నాయుడు, నారాయణ, రాఘవులు, చంద్రశేఖర రావు, మందకృష్ణల దిష్టిబొమ్మలను వినూత్నంగా తయారు చేసి దగ్ధం చేశారు. సంజీవని వంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని అడ్డుకోవడం పేద ప్రజలకు అన్యాయం చేసినట్లేనని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో ఇలాంటి కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొని నిరసన తెలిపారు.

## విన్నపాలు వినవలె!

రాజకీయపార్టీలు అభ్యర్థిత్వాలను ఖరారు చేస్తున్న సమయంలో పలు కుల సంఘాలు, మైనార్టీలు తమకు శాసనసభ టిక్కెట్లను కేటాయించాలని ఆయా రాజకీయపార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాయి. బిసి కులాల ఐక్య వేదిక ఈ దఫా ఎన్నికలలోనైనా తమకు తగిన ప్రాధాన్యతనివ్వాలని డిమాండ్ చేశాయి. జమాతే ఇస్లామే హింద్ కూడా సామా

తొరవ 14వ పేజీలో

